క్లుప్తంగా

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన మహాత్మ జ్యోతిరావుపూలే రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి రాంకుమార్, ఏసీజీఈ జుమ్మునాయక్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 5 పరీక్ష కేంద్రాల్లో 1,251 మంది విద్యార్థులకు గాను 1,143 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కాటారం: మండలంలోని ధన్వాడలో ఇటీవల ఊరు చెరువులో పడి మృతిచెందిన గుండ్ల మల్లయ్య కుటుంబానికి ధన్వాడ యూత్ సభ్యులు అండగా నిలిచారు. బాధిత కుటుంబాన్ని బుధవారం యూత్ సభ్యులు పరామర్శించి రూ.8,500 ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జంగిలి రమేశ్, వీరగోని కిరణ్‌గౌడ్, తుల్సేగారి రామకృష్ణ పటేల్, కోండ్ర శివ, తదితరులు పాల్గొన్నారు.

వారాంతపు సంతను సద్వినియోగం చేసుకోవాలి

మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా ప్రతి శుక్రవారం వారాంతపు సంతను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ మోటె ధర్మారావు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 12వ తేదీన వారాంతపు సంతను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

అవినీతి ఎమ్మెల్యేల చిట్టా బయటపెట్టాలి

భూపాలపల్లి రూరల్: దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బయట పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏఓ మహేష్‌బాబుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలి

భూపాలపల్లి అర్బన్: ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే డీవైఎఫ్ఐ జాతీయ కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వినయ్‌కుమార్, ఆత్కూరి శ్రీకాంత్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ట్రాక్టర్ బోల్తా ఒకరి మృతి

మహాముత్తారం: ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గాజరాంపల్లి గ్రామానికి చెందిన గాదె లక్ష్మయ్య(48) అనే వ్యక్తి తన ట్రాక్టర్‌పై పని కోసం పక్కనే ఉన్న బోర్లగూడెం వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిలో ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు కిందికి దూసుకు వెళ్లి పల్టీ కొట్టింది. దీంతో లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

రాజ్యాంగ గ్రంథం అందించాలి

మొగుళ్లపల్లి: భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బుధవారం తహసీల్దార్ సమ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని నడిపిస్తున్న భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి ఒక్కరికి ఉచితంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద రమేష్ మహారాజ్, జన్నే లక్ష్మణ్ మహారాజ్, దూడపాక రాజు మహారాజ్,జన్నే రాకేష్ మహారాజ్, బండారి కుమార్ మహారాజ్ , రేసుకుంట్ల రాజు మహారాజు, చిలువేరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థికసాయం



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగుల పంచాయతీ పరిధిలోని కుంట్లం గ్రామస్తులు సీసీ కెమెరాలు అమర్చడానికి ఆర్థిక సాయం అందించారు. బుధవారం సీసీ కెమెరాల టెక్నీషియన్ ప్రవీణ్‌కు రూ.40వేల నగదును అందజేశారు. త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రవీణ్ తెలిపారు.

మెరిసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

చిట్యాల మండల టాపర్‌గా శ్రావ్య



అద్వికరెడ్డిని అభినందిస్తున్న జెడ్పీటీసీ సాగర్



టేకుమట్ల: శ్రీవల్లి, 9.5 జీపీఏ



చిట్యాల: శ్రావ్య 9.8 జీపీఏ

చిట్యాల: మండలంలోని చల్లగరిగ హైస్కూల్ విద్యార్థిని దామెర శ్రావ్య 9.8 /10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఈఓ కొడపాక రఘుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ రఘుపతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థి శ్రావ్యను అభినందించారు. అలాగే చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఏలేటి అద్వికరెడ్డి(9.7)ని కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ రాజ్‌మహ్మద్‌తో, జెడ్పీటీసీ గొర్రె సాగర్‌లు అభినందించారు.

కాళేశ్వరంలో..

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు బుధవారం వెలుబడిన పదో తరగతి ఫలితాల్లో అత్యధిక జీపీఏ మార్కులు సాధించారు. కాళేశ్వరం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి సీహెచ్ దివ్యకు 9.3 జీపీఏ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కటుకు అ మూల్యకు 9.0 జీపీఏ, టి.ఉషశ్రీకి 8.7, ఆర్.వస ంతకు 8.5 జీపీఏ మార్కులు వచ్చినట్లు హెచ్ఎంలు అమల, మణిమాలలు తెలిపారు. మొత్తం 43 మంది పరీక్షలకు హాజరు కాగా 40 మంది ఉత్తీర్ణులయ్యారు. జెడ్పీహెచ్ఎస్‌లో 42 మంది పరీక్ష రా యగా 38 మంది ఉత్తీర్ణులైనట్లు హెచ్ఎంలు తెలిపారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూర్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని 7 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 2 ప్రైవేట్ పాఠశాలల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో మహాదేవపూర్ జెడ్పీ హెచ్ఎస్ (బాలికల) పాఠశాల నుంచి 74 మందికి 71 మంది పాస్ కాగా అత్యధికంగా శివకృష్ణ అనే విద్యార్థికి 9.7 జీపీఏ సాధించినట్లు హెడ్మాస్టర్ బొల్లం సతీష్ తెలిపారు. బాలుర పాఠశాలలో 44 మందికి 34 మంది విద్యార్థులు పాసైనట్లు హెచ్ఎం అశోక్ తెలిపారు. బొమ్మపూర్, సూరారం, అంబటిపల్లి, కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు వచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అలాగే గుడ్‌మార్నింగ్, గ్రీన్‌వుడ్ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా పాఠశాలల యాజమాన్యం తెలిపింది.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలంలో 98.85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వేల్పుల ప్రభాకర్ తెలిపారు. మండలంలో 261 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 258 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన దేవరకొండ ఆశీష్ 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

టేకుమట్లలో..

టేకుమట్ల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభంజనం సృష్టించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గునిగంటి శ్రీవల్లి 9.5 సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

మహాముత్తారం మోడల్ పాఠశాలలో..



కాళేశ్వరం: దివ్య 9.3 జీపీఏ



కాళేశ్వరం: అమూల్య 9.0 జీపీఏ

మహాముత్తారం: మండలంలోని మోడల్ పాఠశాల, మహాముత్తారం జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ, జెడ్పీహెచ్ఎస్ ములుగుపల్లి, మీనాజీపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 149 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 146 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ముగ్గురు విద్యార్థులు 9.3 జీపీఏ, మరో ఇద్దరు 8.8 జీపీఏ సాధించారు

మల్హర్ మండల టాపర్‌గా చాందిని..



మల్హర్: చాందిని 9.5 జీపీఏ



మహదేవపూర్: శివకృష్ణ, 9.7 జీపీఏ

మల్హర్: పదో తరగతి ఫలితాల్లో మండలం వ్యాప్తంగా 99.31 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు చాందిని, నిత్యశ్రీలు 9.5 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

చిట్యాల: మండల పరిధిలోని జూకల్, చల్లగరిగ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మన ఊరు– మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలను ఆమె సందర్శించి పనులను పరిశీలించారు. అలాగే చల్లగరిగలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ పీర్ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్ణీత సమయంలో సర్వేను పూర్తి చేయాలని టీం సభ్యులను ఆదేశించా రు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఈజీఎస్ సిబ్బంది, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది, ఆయిల్ పామ్ సాగు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఆమె వెంట ఎంపీడీఓ రామయ్య, పీఆర్ ఏఈ రవికుమార్, ఎంపీఓ రామకృష్ణ, ఏపీఎం మంజుల, ఏపీఓ హలీం, సర్పంచ్ మంజుల అశోక్ రెడ్డి, ఐకేపీ సీసీ రమాదేవి, ఉన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో డిప్యూటీ జెడ్పీసీఈఓ రఘువరన్ మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీపీ రాణిబాయి, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రభావతి, ఉపాధి హామీ ఏపీవో రమేష్, ఏపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లకు అండగా బీజేపీ



జేపీఎస్‌లకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎంపీ

కాటారం: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని పెద్దపల్లి మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. కాటారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టిన జేపీఎస్‌లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడారు. చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, చిలువేరు సతీశ్, సంపత్, ఉడుముల విజయారెడ్డి, అంకయ్య, బండం మల్లారెడ్డి, దోమల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: మండలంలో తాడిచర్ల పెద్దమ్మ తల్లి ఆలయాన్ని మాజీ ఎంపీ గడ్డం వివేక వెంకటస్వామి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వివేక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

మెడికల్ షాపుల తనిఖీ

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని మెడికల్ షాపుల్లో బుధవారం ఔషధ తనిఖీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రాజలక్ష్మి ఆధ్వర్యంలో వివిధ షాపులను తనిఖీ చేశారు. మందుల అమ్మకాలు, కొనుగోలు, ధరలు, కాలం చెల్లిన మందులు, మందుల నిల్వల వివరాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా పలువురు యజమానులకు షోకాజ్ నోటీసులు అందజేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు పావని, అరవింద్‌కుమార్, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

సురక్ష సేవా అవార్డు అందజేత



అవార్డు అందుకుంటున్న ఎస్సై



అవార్డు అందుకుంటున్న రాజేందర్

చిట్యాల: చిట్యాల మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గుర్రం కృష్ణ ప్రసాద్‌కు ఆంత్రిక్ సురక్ష సేవా పథక అవార్డు వరించింది. వెనుకబడిన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు కేంద్ర ప్రభుత్వం ఆంత్రిక్ సురక్ష సేవా పథకాన్ని అందిస్తుంది. ఈ మేరకు మండలంలో ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ ఆంత్రిక్ సురక్ష సేవా పథకానికి ఎంపికయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, డీజీపీ అంజని కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

ఉత్తమ అవార్డు అందజేత

మహాముత్తారం: మహాముత్తారం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బి.రాజేందర్‌కు బుధవారం అరుదైన గౌరవం దక్కింది. విధుల్లో అంకిత భావంతో పనిచేసిన ఆయనకు ప్రభుత్వం కేంద్ర హోంమినిస్ట్రీ ఆంత్రిక సురక్ష అవార్డుకు ఎంపిక చేసింది. దీంతో బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి మహమ్మద్ అలీ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

జెడ్పీచైర్‌పర్సన్ భర్త పీఏ పేరిట ఫోన్ కాల్

● ఖండించిన జక్కు రాకేశ్

కాటారం: ఎస్సీ కార్పొరేషన్ రుణం మంజూరైందని, ఆ రుణం చేతికి రావాలంటే కమీషన్ ఇవ్వాల్సి ఉంటుందని జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి భర్త రాకేశ్ పీఏ అంటూ ఓ ప్రైవేట్ వ్యక్తి మాట్లాడిన ఫోన్ కాల్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. రికార్డులోని సారాంశం ప్రకారం మండలంలోని ఓ యువకుడు 2019లో ఎస్సీ కార్పొరేషన్ రుణం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కార్పొరేషన్ రుణం మంజూరు అయిందని, అది మీకు రావాలంటే సంబంధిత అధికారులు పర్సేంటేజీ అడుగుతున్నారని జక్కు రాకేశ్ పీఏను అంటూ ఓ వ్యక్తి లబ్ధిదారుడితో ఫోన్‌లో మాట్లాడగా రికార్డు అయింది. ఆ రికార్డును పలువురు బుధవారం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీంతో పాత రికార్డు ప్రస్తుతం సంచలనంగా మారింది. ఇదిలా ఉండగా ఆడియో రికార్డు సోషల్ మీడియాలో వైరల్ అవడం పట్ల జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి భర్త జక్కు రాకేశ్ స్పందించారు. పాత ఆడియో రికార్డును కావాలని పలువురు సోషల్ మీడియాలో పెట్టి తనపై దుష్ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ఎవరెన్ని కుట్రలు చేసిన ప్రజాక్షేత్రంలో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని రాకేశ్ స్పష్టం చేశారు.

గిరిజనులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉషా

మహాముత్తారం: గిరిజనులు నాబార్డు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ నాబార్డు రీజినల్ జనరల్ మేనేజర్ ఉషా అన్నారు. బుధవారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో సమగ్ర గిరిజన అభివృద్ధి (మాతోట) పథకాన్ని నాబార్డు ఆర్థిక సహకారంతో షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవనోపాధి కింద కిరాణ షాపు ప్రారంభించి, మేకలను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పథకాలను విజయవంతం చేసేందుకు రైతుల సహకారం అందించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ రైతులు పండ్ల తోటలతోపాటు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం ఎల్ చంద్రశేఖర్, డీడీఎం రవి, చైతన్య, ఎల్‌డీఎం తిరుపతి, జెడ్పీటీసీ లింగమల్ల శారద, మండల వ్యవసాయ అధికారి సతీష్, ఏఈఓ ఆస్మా, డీహెచ్ఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, షార్ప్ సీఈఓ కూరెల్ల నర్సింహాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం



నీట మునిగిన పంటను చూపుతున్న రైతు

చిట్యాల: మండలంలో మంగళవారం రాత్రి కురిసిన గాలివాన బీభత్సం సృష్టించింది. మండలంలోని వరికోల్‌పల్లి, నైన్ పాక గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోయి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నాపాక ఆలయం ప్రాంగణంలో నిర్మించిన మండపం రేకులు ధ్వంసం అయ్యాయని గ్రామస్తులు తెలిపారు.

మల్హర్: మంగళవారం రాత్రి కురిసిన వర్షంతో అన్నదాతలు ఆగమాగమయ్యారు. మండలంలోని పెద్ద తూండ్ల, కొయ్యూరయ మల్లారం, ఎడ్లపల్లి, రుద్రారం, వల్లెకుంట, అన్సాన్‌పల్లి, నాచారం తదితర గ్రామాల్లో కురిసిన భారీ వర్షంతో చేతికొచ్చిన పంటలు నేలవాలి, వరదల్లో నీట మునిగాయి. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. అలాగే మండలంలోని పలు ఇళ్లు ధ్వంసమయ్యాయని రెవెన్యూ అధికారులు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చిట్యాల:కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



మల్హర్: నాచారంలో..

మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి, అన్సాన్‌పల్లి, నాచారం గ్రామాల్లో తాడిచర్ల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాష్‌రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జనగామ స్వరూప, కాసని రామయ్య, మంథని ఏఎంసీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, ఉప సర్పంచ్ తోట రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్లు సర్వేనాయక్, రైతులు పాల్గొన్నారు.

మహాముత్తారం: మహాముత్తారం మండలకేంద్రంలో బుధవారం గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ లింగమల్ల శారద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాదారపు స్వామి, మహాముత్తారం ఎంపీటీసీ శ్రీపతి సురేష్, జీసీసీ మేనేజర్ హరిలాల్, ఏఈఓ పుష్పలత, సెంటర్ ఇన్‌చార్జ్ పద్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ దావు వినోద, జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్కల కొనుగోలు కేంద్రంలో మక్కలు విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎరుకొండ గణపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరపెల్లి మల్లయ్య, డైరెక్టర్ గుర్రం మహేందర్, పోరెడ్డీ సుదర్శన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సంపత్, ప్రభాకర్, ప్రభాకర్, మెరుగు సమ్మయ్య, గొల్లపెల్లి రాజు, ప్రవీణ్, పాష, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

మహదేవపూర్: మండలంలోని ఎడపల్లి గ్రామంలో మాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి చిన్న మల్లయ్య, రైతులు మోతే సాంబయ్య, చెకుర్తి శంకర్, శ్రీనివాస్, ఆకుతోట నారాయణ, నిర్వాహకులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో పీఏసీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం తహసీల్దార్ సమ్మయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేందర్ రెడ్డి, సొసైటీ సీఈఓ అప్పం సాగర్ పాల్గొన్నారు.

వేతన వ్యత్యాసం ఎందుకు?

భూపాలపల్లి అర్బన్:కేంద్ర ప్రభుత్వం డీపీ గైడ్‌లైన్స్‌తో కార్మికులు, అధికారుల మధ్య వేతనాల వ్యత్యాసం ఎందుకు అమలు చేస్తున్నారని సీఐటీయూ బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆరోపించారు. ఏరియాలోని కేటీకే 5వ గనిలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజయ్య మాట్లాడుదారు. ఈ సమావేశంలో నాయకులు నారాయణ, శ్రీనివాస్, బాబు, చంద్రయ్య, మల్లయ్యలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల నిరసన



నిరసన తెలుపుతున్న జేపీఎస్‌లు

భూపాలపల్లి రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయం చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి 13వ రోజులకు చేరుకొంది. ఈ సందర్భంగా కార్యదర్శులు ఒంటికాలుతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, ఆరు మండలాల కార్యదర్శులు, పాల్గొన్నారు ఈ దీక్షలకు బీజేపీ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి



నాటిన మొక్కను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈఓ

కాటారం: నేషనల్ హై వే ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలను సంరక్షించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ రఘువరన్ అన్నారు. కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బస్వాపూర్ నుంచి కాటారం వరకు హైవే ఇరువైపుల నాటిన మొక్కలను బుధవారం పరిశీలించారు. మొక్కల ఎదుగుదల, నిర్వాహణపై ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. హై వే ఇరు పక్కల నాటిన మొక్కలకు ట్రీ గార్డులు సరి చేయడంతో పాటు నీరు నిలచేలా పాదులు ఏర్పాటు, కలుపు మొక్కల తొలిగింపు చర్యలు చేపట్టాలన్నారు. డిప్యూటీ సీఈఓ వెంట ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఏపీఓ వెంకన్న, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు విద్యానాథ్, రవిశంకర్, టీఏలు రవళి, మనోజ్ ఉన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి



తడిసిన ధాన్యాన్ని చూపుతున్న నాయకులు

మల్హర్: అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎడ్లపల్లి సర్పంచ్ స్వరూప బాపు, కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ సంగెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ములుగు: ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు మన ఊరు–మన బడి పథకంలో భాగంగా ములుగు మండలం మల్లంపల్లి, జాకారం, వెంకటాపురం(ఎం) మండలంలోని జవహర్‌నగర్, గోవిందరావుపేట, ఎస్ఎస్ తాడ్వాయి ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ కృష్ణా ఆదిత్యతో కలిసి బుధవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరం మొదలయ్యే నాటికి పనులు వందశాతం పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ నరేందర్ రెడ్డి, ఐటీడీఏ ఈఈ హేమలత , జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, అధికారులు పాల్గొన్నారు.